89) మాళవి/కాంభోజి

ప॥ ధృవవరదా సంస్తుతవరదా। నవమైనయార్తుని నను గావవే॥

చ॥ కరిరాజవరదా కాకాసురవరదా। శరణాగతవిభీషణవరదా।
సిరుల వేదాలు నిన్ను జెప్పగా వినీని। మరిగి మఱుగుచొచ్చె మమ్ము గావవే॥

చ॥ అక్రూరవరదా అంబరీషవరదా। శక్రాదిదివిజనిచయవరదా।
విక్రమించి యిన్నిటా నీవే ఘనమని నీకు। చక్రధర శరణంటి సరి గావవే॥

చ॥ ద్రౌపదీవరదా తగ నర్జునునివరదా। శ్రీపతీ ప్రహ్లాదిశిశువరదా।
యేపున శ్రీవేంకటాద్రి నిటు నేను నాగురుడు। చూపగా గొలిచే నచ్చుగ గావవే॥